

లిబర్టీ సిగ్నల్ పోల్‌పై వెళ్తున్న పాము

లిబర్టీ సిగ్నల్ వద్ద పాము కలకలం

బెంబేలెత్తిన ప్రయాణికులు.. స్తంభించిన ట్రాఫిక్

వీడియోలు తీసుకున్న బాటసారులు

కవాడిగూడ, జూన్ 7: దోమలగూడలోని లిబర్టీ వద్దనున్న సిగ్నల్ పోల్ కేబుల్‌పై పాము ప్రత్యక్షం కావడంతో ప్రజలు బెంబేలెత్తారు. వివరాలిలా ఉన్నాయి.. లిబర్టీ చౌరస్తాలో ఉన్న సిగ్నల్ పోల్ కేబుల్ పైనుంచి శుక్రవారం సాయంత్రం ఐదున్నర సమయంలో పాము వెళ్తూ బాటసారుల కంట పడింది. పామును చూసిన బాటసారులు, వాహన దారులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. దూరంగా ఆగిపోయిన బాటసారులు.. తమ సెల్‌ఫోన్లతో పాము వీడియోలు, ఫొటోలు తీసుకున్నారు. దీంతో లిబర్టీ చౌరస్తాలో భారీగా ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఈ సందర్భంగా ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఫెయిల్ అయ్యానని..

గోల్నాక, జూన్ 7: ఇంటర్ ఫెయిలయ్యానని మనస్తాపంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ కథనం ప్రకారం.. అంబర్‌పేట పటేల్‌నగర్‌కు చెందిన డి.ప్రకాశ్‌బాబు కారు డ్రైవర్. అతడికి ఒక కుమార్తె, ఓ కుమారుడు సాయిచంద్ర (18) ఉన్నారు. సాయి చంద్ర నగరంలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదవగా.. ఇటీవల వెలువడిన పరీక్షా ఫలితాల్లో అన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. అప్పటి నుంచి తీవ్ర మనోవేదనకు గురైన సాయి చంద్ర.. గురువారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి ప్రకాశ్‌బాబు ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాధాకిషన్‌రావుకు మరో ఐదు రోజులు అనుమతి

నాంపల్లి కోర్టులు, జూన్ 7 (నమస్తే తెలంగాణ) : తల్లి మరణాంతరం నిర్వహించే కార్యక్రమాల్లో మాజీ పోలీసు అధికారి రాధాకిషన్‌రావు పాల్గొనేందుకు 5 రోజులు అనుమతిస్తూ 1వ అదనపు జిల్లా జడ్జి రమాకాంత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 10 నుంచి 14 వరకు తల్లికి నిర్వహించే కార్యక్రమాల్లో హాజరయ్యేందుకు ఈ అవకాశాన్ని కోర్టు కల్పించింది. పూజలో పాల్గొనే సమయంలో భద్రత పేరిట అధికారులు నిర్బంధించరాదంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి.. పల్లగుట్ట గ్రామంలో 2న ముగిసిన అంత్యక్రియల్లో పాల్గొనేందుకు కోర్టు 2 రోజులపాటు అనుమతిచ్చింది. అయితే, చంచల్‌గూడ జైలు అధికారులు మాత్రం భద్రత పేరిట కుటుంబీకులను, భార్యను కలిసి మాట్లాడేందుకు అవకాశం కల్పించలేదంటూ ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఏడు రోజుల కోసం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా.. రెండు రోజులకు అనుమతిచ్చిందని, మరో 5 రోజులకు అనుమతివ్వాలని కోరారు. స్వేచ్ఛగా తల్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు పోలీసులు వెసులుబాటు కల్పించలేదన్నారు. హ్యాండ్‌కప్స్‌తో నిందితుడి చుట్టూ పోలీసుల భద్రత కొనసాగిందని, స్వేచ్ఛగా నిందితుడు కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా కోర్టు అనుమతివ్వాలని విన్నవించారు. అంత్యక్రియల సందర్భంగా అధికారులు ఎందుకలా వ్యవహరించారంటూ జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంపై ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డిని ప్రశ్నించారు. అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, స్వేచ్ఛగా వదిలితే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నదని పీపీ కోర్టుకు తెలిపారు. 10, 11వ రోజులు ముఖ్యమైనవని, ఆ రెండు రోజులకు అనుమతి కోరినట్లయితే సమంజసంగా ఉంటుందన్నారు. కావాలని పోలీసులపై ఆరోపణలు చేయడం సరికాదని, 5 రోజుల పాటు నిందితుడికి అనుమతివ్వకూడదని పీపీ అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో వాదనలు 11కు వాయిదా

నాంపల్లి కోర్టులు, జూన్ 7 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌లపై వాదనలను ఈ నెల 11కు వాయిదా వేస్తూ శుక్రవారం 1వ జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి కౌంటర్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. నిందితుల తరపున వాదనల కోసం సమయం కావాలని కోర్టును కోరగా.. విచారణను వాయిదా వేసింది.

9న ట్రై కమిషనరేట్ల పరిధిలో 144సెక్షన్

జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లు బంద్

సిటీబ్యూరో, జూన్ 7 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 పరీక్షల నేపథ్యంలో పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఉండేందుకు ఈ నెల 9న హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు పోలీసు కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల దూరం వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని, ఆ ప్రాంతాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, ధర్నాలు, రాస్తారోకోలు వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం, సభలు, సమావేశాలు నిర్వహించడం వంటివి నిషేధమని ఆదేశాల్లో పేర్కొన్నారు. అంతే కాకుండా.. పరీక్షా కేంద్రాల నుంచి 100 మీటర్ల దూరం వరకు జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లను సైతం మూసివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 9న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని కమిషనర్లు వెల్లడించారు.

డేటింగ్‌తో మోసం

పబ్ యాజమానితో కలిసి.. యువకులను మోసం చేస్తున్న యువతి

పబ్‌కు తీసుకువెళ్లి ఖరీదైన మద్యం ఆర్డర్ చేసి..

రూ.45 వేల బిల్లు చేతిలో పెట్టి జారుకున్న యువతి

మాదాపూర్, జూన్ 7: డేటింగ్ యాప్ పేరుతో యువతులు అబ్బాయిలకు వలవేస్తున్నారు. ఎంపిక చేసుకున్న పబ్‌లకు యువకులను తీసుకెళ్తున్నారు. యువతులతో పబ్ నిర్వాహకులు కూడా కలిసిపోతున్నారు. యువతులు, పబ్ నిర్వాహకులు కలిసి యువకులను నిలువునా దోచుకుంటున్నారు. ఈ ఘటన శుక్రవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఎస్సై ఎన్‌వీ రమణ కథనం ప్రకారం.. మాదాపూర్‌లోని మోష్ పబ్ యాజమాన్యం యువతులను అడ్డం పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్నారు. ఇందుకు కొంతమంది యువతులను ఎంపిక చేసుకున్నారు. ఆ యువతులు డేటింగ్ యాప్ ద్వారా యువకులను పరిచయం చేసుకుంటారు. పరిచయమైన యువకులను ఆ యువతులు పబ్‌కు తీసుకొస్తారు. యువకులను మత్తులో ముంచేసి.. అధిక బిల్లులు వేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఓ బాధితుడి ఫిర్యాదుతో యువతుల సహాయంతో పబ్ చేస్తున్న మోసం బయటపడింది. ఓ యువకుడికి టిండర్ యాప్ ద్వారా రితిక అనే యువతి పరిచయమైంది. వారిద్దరూ హైటెక్ సిటీ వద్ద కలుసుకున్నారు. రోడ్డుపైన ఏం మాట్లాడుదామంటూ ఆ యువకుడిని పబ్‌కు తీసుకెళ్లింది. హైటెక్ సిటీలోని మోష్ పబ్‌కు తీసుకువెళ్లి ఖరీదైన లిక్కర్ ఆర్డర్ చేసింది. ఆ తరువాత పబ్ యజమానులు ఆ యువతికి కోక్ ఇచ్చి.. అసలు బిల్లు కంటే ఎక్కువ (రూ. 45 వేలు) బిల్లును వేసి యువకుడి చేతిలో పెట్టారు. ఆ సమయంలో యువతి హ్యాపీగా నడుచుకుంటూ.. పబ్ నుంచి వెళ్లిపోయింది. అవాక్కయిన ఆ యువకుడు ఇంత బిల్లు ఎలా అయ్యిందని పబ్ యజమానిని ప్రశ్నించాడు. అయితే పబ్ నిర్వాహకులు బెదిరించి బిల్లులను కట్టిస్తున్నారని.. బాధిత యువకుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు ఆన్‌లైన్ ద్వారా పబ్ రివ్యూలను పరిశీలించాడు. ఇప్పటి వరకు చాలా మందిని ఇలాగే మోసం చేసినట్టు రివ్యూల ద్వారా బాధితుడు గుర్తించాడు. తాను మోసపోయినట్లు గుర్తించిన సదరు యువకుడు.. లిక్కర్ పేరుతో యువతికి కోక్ ఇచ్చి రూ.45 వేల బిల్లు వేశారని పేర్కొంటూ, అతడికి జరిగిన మోసాన్ని ఆధారాలతో సహా సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అదేవిధంగా.. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కూడా పబ్‌పై ఫిర్యాదు చేశాడు. పోలీసులు సుమోటోగా తీసుకొని కేసుగా నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

వైభవంగా వేణుగోపాలస్వామి పుష్పయాగం

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం పుష్పయాగం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 1.30 నుంచి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కార్యక్రమాన్ని నిర్వహించారు. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, గులాబీలు, తామర, కలువ, మొగలిరేకులతో స్వామి, అమ్మవార్లకు కనులపండుగలా యాగం చేశారు. రాత్రి 7గంటల నుంచి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్ పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో కార్మికుడి మృతి

కుత్బుల్లాపూర్, జూన్7: పెయింటింగ్ వేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి పెయింటింగ్ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి బంధువుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా మద్దెల్‌వాయి గ్రామానికి చెందిన సీపతి పరువయ్య (46) కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి చింతల్ పద్మానగర్ ఫేస్-2లో ఉంటూ పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. రోజువారీ పనిలో భాగంగా శుక్రవారం పద్మానగర్ ఫేస్-2 రింగ్‌రోడ్ సమీపంలో ఓ ఇంటి బయట రెయిలింగ్‌కు పెయింట్ వేస్తుండగా.. ఇంటి రేలింగ్ కింద కిరాణా దుకాణానికి ఉన్న ప్రకటన బోర్డు విద్యుత్ వైరు తగిలి కరెంటు షాక్‌కు గురై కింద పడ్డాడు. స్థానికులు గమనించి హుటాహుటిన పేట్ బషీరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెండ్లి పేరుతో ఎగ 'తాళి'

యువతుల జీవితాలతో చెలగాటం..

రూ.15 లక్షలు, బంగారంతో ఉడాయించిన వంచకుడు

మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

కేసు నమోదు చేసిన పోలీసులు

వెంగళరావునగర్, జూన్ 7: పెండ్లి పేరిట అమాయక యువతుల కలలను ఆ మోసగాడు చిదిమేస్తున్నాడు. యువతులను నమ్మించి.. వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. పెండ్లిని ఎగ'తాళి' చేస్తున్నాడు. వివాహంతో యువతుల నుంచి వచ్చిన డబ్బు, బంగారాన్ని మూటగట్టుకుని విదేశీ పర్యటన పేరుతో జారుకుంటున్నాడు. తాజా ఘటనలో.. భర్త జాడ కోసం ప్రయత్నిస్తున్న బాధిత యువతిని మరో ఇద్దరు మహిళలు బెదిరించారు. ముందుగా తాను పెండ్లి చేసుకున్నానంటూ ఓ మహిళ చెప్పడంతో.. కుంగిపోయిన ఆ ఇల్లాలు న్యాయం చేయాలని కోరుతూ మధురానగర్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ కాలనీకి చెందిన కనక మహాలక్ష్మి. బిల్లకుర్తి అప్పరెడ్డిది ప్రేమ వివాహం. పెండ్లి అయిన నెల రోజుల వరకు వీరి కాపురం సంతోషంగానే సాగింది. తనకు డబ్బు అవసరం ఉన్నదని, రూ.30 లక్షలు కావాలని భార్యను అడిగాడు. తన వద్ద ఉన్న రూ.15 లక్షలతో పాటు బంగారు నగలన్నీ అతడి చేతిలో పెట్టింది. వ్యాపారం నిమిత్తం చైనాకు వెళ్తున్నానని చెప్పిన అతడు.. తిరిగి భార్య ముఖమే చూడలేదు. భర్త గురించి దిగులు పెట్టుకుని ఆరా తీయగా.. ఆ ఇల్లాలుకి చేదు నిజాలు తెలిశాయి. అప్పరెడ్డికి తాను భార్యనని.. తన పేరు మృదుల అని.. తమకు ఐదేండ్ల పాప కూడా ఉన్నదని.. ఫోన్ చేయవద్దని అవతలి వైపు నుంచి ఫోన్‌లో మహిళ కటువుగా చెప్పింది. తనతో పాటు మరో ఇద్దరు శ్రీకర్, సీత అని పేర్లు చెప్పి ఫోన్ చేసి అప్పారెడ్డి భార్య మృదుల బంధువులమంటూ వారు హెచ్చరించారు. దీంతో బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెండ్లి పేరుతో మరెంతో మంది యువతులను మోసం చేసి ఉంటాడన్న కోణంలో కూడా మధురానగర్ పోలీసులు విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వీసాలు ఇప్పిస్తామని మోసం

భర్త అరెస్టు, పరారీలో భార్య

హిమాయత్‌నగర్, జూన్ 7: విదేశాలకు వెళ్లేందుకు వీసాలు ఇప్పిస్తామని చెప్పి పలువురు బాధితులను భార్యాభర్తలు మోసం చేశారు. నారాయణగూడ సీఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. శేరిలింగంపల్లికి చెందిన సీహెచ్. సురేశ్, హరిత దంపతులు. హెచ్1బీ వీసా కోసం సెర్చ్ చేస్తున్న క్రమంలో వీరికి ఫేస్‌బుక్‌లో ఓ కెరీర్ సొల్యూషన్ సంస్థకు సంబంధించిన ప్రకటన కనిపించింది. అందులో ఉన్న ఫోన్ నంబర్‌కు కాల్ చేసి వీసాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. హిమాయత్‌నగర్‌లో ఉన్న కెరీర్ సొల్యూషన్ సంస్థ కార్యాలయానికి రావాలని సూచించడంతో.. ఆ దంపతులు వచ్చి హెచ్1బీ వీసా వివరాలను తెలుసుకున్నారు. ఆ సంస్థకు ఎండీగా ప్రశాంత్ శర్మ, ఆయన భార్య శిల్పా దేశ్ పాండే చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వారు చెప్పినట్లు సురేశ్, హరిత రూ.7లక్షలు చెల్లించారు. వారు ఇచ్చిన గడువు ముగిసినా వీసా అందకపోవడంతో ప్రశాంత్ శర్మ, శిల్పాదేశ్‌పాండేను కలిసి ప్రశ్నించగా.. పెండింగ్‌లో ఉన్నదని, వస్తున్నట్టు నమ్మబలికారు. దీంతో వారికి అనుమానం వచ్చి తాము చెల్లించిన డబ్బును తిరిగి ఇవ్వాలని కోరగా.. ఇస్తామని హామీ ఇచ్చిన తరువాత ఎలాంటి స్పందన రాకపోవడంతో బాధితులు నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా.. పలువురి వద్ద నుంచి సుమారు రూ.78 లక్షలు వసూలు చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు సంస్థ ఎండీ ప్రశాంత్ శర్మను అరెస్ట్ చేశారు. అతడి భార్య శిల్పాదేశ్ పాండే పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్సై షఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

తప్పించుకోబోయి యువకుడి మృతి

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 7: పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయగా.. తప్పించుకోబోయిన ఓ వ్యక్తి మూడో అంతస్తు నుంచి దూకి మృతి చెందాడు. ఈ ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. లాలాపేటలోని శాంతి నగర్‌కు చెందిన వినయ్‌కుమార్ (35) ప్రైవేటు ఉద్యోగి. గురువారం రాత్రి లక్ష్మీనగర్‌లోని ఓ భవనంపై కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారు. రాత్రి పది గంటల సమయంలో వినయ్‌కుమార్ భవనంపైకి వెళ్లాడు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదే సమయంలో దాడి చేశారు. పోలీసులను గమనించిన కొంతమంది ఆటగాళ్లు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలోనే వినయ్‌కుమార్ సైతం తప్పించుకునే ప్రయత్నంలో మూడో అంతస్తు పైనుంచి కిందికి దూకాడు. దీంతో తీవ్రగాయాలైన వినయ్‌కుమార్‌ను స్థానికులు అంబులెన్స్‌లో సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వినయ్‌కుమార్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి

సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి

సిటీబ్యూరో, జూన్ 7 (నమస్తే తెలంగాణ): పోలీసులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ పతకాలు సాధించాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి అన్నారు. కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి శుక్రవారం కమిషనరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో సీపీ పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ అవినాశ్ మహంతి మాట్లాడుతూ.. సేవా పతకాలను అందుకున్న సిబ్బందిని అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాలను అందజేస్తాయని, అందులో భాగంగానే 2023 సంవత్సరానికి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది పోలీస్ సిబ్బందికి పతకాలు అందజేసినట్టు తెలిపారు. వీరిలో ముగ్గురికి మహోన్నత సేవా పతకాలు, 18 మందికి ఉత్తమ సేవా పతకాలు, 54 మందికి సేవా పతకాలు లభించినట్లు సీపీ వివరించారు. ఈ పతకాలు అందుకున్న వారిలో కానిస్టేబుల్ నుంచి డీసీపీ స్థాయి వరకు ఉన్నట్లు తెలిపారు. పతకాలు అందుకోవడం వల్ల సిబ్బందిలో ఉత్సాహం, పనితనంలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఇతర సిబ్బంది కూడా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపి పతకాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయెల్ డేవిస్, క్రైమ్ డీసీపీ కె. నరసింహ, ఆర్థిక నేర విభాగం డీసీపీ కె. ప్రసాద్, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బీ డీసీపీ సాయిశ్రీ, రోడ్ సేఫ్టీ డీసీపీ ఎల్‌సీ నాయక్, ఎస్ఓటీ డీసీపీ డి. శ్రీనివాస్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ అదనపు డీసీపీ జెఎస్‌కె. షమీర్‌తో పాటు ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమూధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

WATER PROOFING

★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

GOLD RELEASE

★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

INSURANCE ADVISOR

★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. NT-334107

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: చార్ ధామ్ యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. NT-339515

PLOT FOR SALE

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో పుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

FLAT FOR SALE

★Flat No. 502, 2BHK, 1219 Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101. NT-333659

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★Male Wardens for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Salary with Accommodation. Qly: Graduation, Age: 35 to 45 yrs. Ph: 8106841115, 8328526544. NT-97556

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

★R.T.C. X రోడ్స్ అశోక్ నగర్ బాయ్స్ హాస్టల్ హౌస్‌కీపింగ్‌కు, ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9292101119. NT-2386

★Wanted Marketing Team Associates to sell Plots, Flats Villas in Hyderabad & Mumbai Highway. No Salary, Good Commission Monthly Bonazas. Hard work interest Serious people only call: 7416613247, 9394853247. NT-327623

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996. NT-334139

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

TEACHERS REQUIRED

★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284. NT-334223

CHANGE OF NAME

★I, VOOKANTI ARCHANA, W/o. Vishnuvardan Madhadi, R/o. Flat No. 102, Vigneshwara Residency, ODF Colony, Road No. 1, Ameenpur Village & Mandal, Sangareddy District, TS. Changed My Name as VOOKANTI ARCHANA from MADHADI ARCHANA for all Record purpose. NT-KNR

★I, SURESH GUNASEKARAN, S/o. Gunasekaran Govindasamy, R/o. Flat 704, Crystal Block, PBEL City, Don Bosco Nagar, KV Rangareddy, Telangana-500 086. Changed My Minor Daughter's Name from SAINDHAVI S alias SAINDHAVI to SAINDHAVI SURESH, Aged 9 Years. NT-333874

★I, SURESH GUNASEKARAN, S/o. Gunasekaran Govindasamy, R/o. Flat 704, Crystal Block, PBEL City, Don Bosco Nagar, KV Rangareddy, Telangana-500 086. Changed My Minor Daughter's Name from YAZHINI S alias YAZHINI to YAZHINI SURESH, Aged 4 Years. NT-333875

★I, SRINIVAS REDDY, S/o. Thimma Reddy Bobbili, R/o. H.No. 1-13/1/1A, Shivalayam Road, Thumkunta, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Telangana-500 078. Changed My Name from SRINIVAS REDDY to SRINIVAS REDDY BOBBILI for all purpose. NT-97559

CHANGE OF NAME

★I, MOHAMMAD FAROOK, S/o. Mohammed Yousuf, R/o. H.No. 6-169, Choutuppal Road, Munugode, Nalgonda District-508 244, Telangana, India, do hereby solemnly affirm and state, I have Changed My Name from MOHAMMED FAROOK to MOHAMMAD FAROOK. NT-334229

★I, GORRE PAPA, D/o. Srinivasa Rao Gorre, F.No. 401, Sandhya Towers, BMS School Lane, Nizampet Road, Medchal-Malkajgiri Dist.,